ఆరోజు ద్వాదశి అయినందువల్ల మా అత్తగారి భోజనం త్వరలోనే అయింది.... ఆమె భోంచేస్తూనే వంటవాడు తిరువెంగళాచారీ భోంచేశాడు.... వంటింటి వెనక ఉన్న వరండాలో భోజనానికి కూర్చున్నాడు, పనిపిల్లవాడు గుండుమణి.

వీథిలో ఎవర్‌సిల్వర్ పాత్రలవాడి కేక విని మా అత్తగారు వణ్ణి పిలిపించారు, ఘూర్ఖావాడిచేత—వాడి బుట్టలో ఉన్న పాత్రలన్నీ ఒక్కొక్కటే తీసిపక్కన పెట్టుకున్నారు, యిది చారుకీ, యిది పులుసుకీ, యిది పప్పుకీ, యిది పాయసానికీ అంటూ. చివరికి గోరంత జరీ కూడా లేని, ఎలకలుగొట్టిన ఆమె పాత మడి చీర ఒకటీ, నావి రెండు మూడు పాత జాకెట్లూ తెచ్చి వాడి ముఖాన పడేసి ఆ పాత్ర సామానంతా కావాలన్నారు. వాడు ఒక్క నమస్కారంచేసి బుట్ట సర్దుకోబోయాడు....'ఏమిస్తావో తేల్చి చెప్పిందాకా పాత్ర లివ్వ'నన్నారు మా అత్తగారు....వాడికి ఒళ్ళు మండి, బుట్టంతా వెతికి, ఒక చిన్న స్పూను తీసి "మీ రిచ్చిన గుడ్డలకి యిదీ ఒచ్చేది".... అంటూ అలక్ష్యంగా ఆమె ముందుకు విసిరేశాడు....

మా అత్తగారికి ఒళ్ళు తెలీని కోపం వచ్చింది....

"ఛో వెధవా!....నువ్వుగాకపోతే నీ తలదన్నినవా డింకోడొస్తాడు ....అసలు నిన్ను పిలవడం నాదే బుద్ధితక్కువ....కొవ్వెక్కిన గాడిద! ఎంత పొగర్రా నీకు?....నిక్షేపంలాంటి గుడ్డలకి ఒక్క స్పూనిస్తావా!.... ఆ బోడి స్పూను నువ్వే ఉంచుకో....నా కక్కర్లా"....అంటూ వాడిపాత్రలు సొట్టలు పడేటట్లు విసురుగా వాడి ముందు నెట్టిపారేశారు....

"ఓ, ఓ, ఓ, పెద్దమ్మగారు....ఆ గుడ్డ లూరకిచ్చినా మా కొద్దుగానీ, పాత్తర్లు కాస్త మెల్లిగియ్యండి, సొట్టలు పడితే మా యజమా నూరు

2-AK

"ఓ రూపాయుంటే పారెయ్యండమ్మగారూ ... హోటల్లో నన్నా తినొస్తాను .. రోజూ ఈ ఎదవతిండి తిన్లేక చస్తున్నా ..." అన్నాడు.

"మాశారా! చూశారా! వెధవ తిండట.... 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్నారు.... రిసే కందాన్ని నేలకేసి కొట్టవచ్చా! ఎంత అపచారం! ఎంత అపచారం!" అంటూ వాపోయాడు వంటవాడు!....

"దాల్లేవయ్యా పెద్దమనిషి....మాడిపోయిన పప్పుతెచ్చి నా మొకాన గొట్టి తినమంటే ఎట్ట తినేది!.... పైగా మాడుకంపుతోనన్నా తినొచ్చుగాని, ఆ మాడువాసన రాకుండా ఉంటానికి ఏదో శెంటు బోశాడమ్మగారూ.... బాబోయ్! యింక ఆ కంపు ఏం జెప్పమంటారు....డోకొచ్చిందనుకోండి ఆ శెంటు వాసనకి....అయినా ఒంటి కేసుకునే శెంటు ఒంటకాల్లో వేసు కుంటారండీ ఎవురన్నా!...."

"హరిహరీ!.... అది శెంటుగాదు! పన్నీరు—పన్నీరు బోశాను లక్షణంగా...."

"ఆ, లక్షణంగానే ఉందా కంపు .."

"అంతే అంతే.... నీ కిది కంపుగానే ఉంటుంది. పూరికే అన్నారా!.... 'పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా'.... అని?"

"యిదుగో వంటాయనా! మాటలు జాగర్తగా రానీ....ఏమన్నావ్! నేను పందినా'' .... అంటూ గుండుమణి గుడ్లెర్రజేశాడు .... వంటవాడు నిలువునా ఒణికిపోతూ మా అత్తగారికోసం లోపలికి పరుగెత్తాడు.... మావారు గానీ మావాడు గానీ, సాధారణంగా యింట్లో భోంచేయరు.... మా అత్తగారి సూపర్‌విషన్‌లో జరిగే వంట సరిగా వుండదని మావారు ఆఫీసుకు దగ్గిరగా ఉన్న ఉడ్‌లాండ్స్ హోటల్నుంచి భోజనం తెప్పించు కుంటారు .... మావాడు పగలు హాస్టల్లో భోంచేస్తుంటాడు. రాత్రిళ్ళు ఇద్దరూ భోంచేయరు గనుక ఫలహారం గూడా బయట్నే ముగించు కొస్తారు .... యిక నేను అన్నం తింటే ఒళ్ళొస్తుందనే భయంతో గుండు

